శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

దేశంలో ఐటీఐల అప్‌గ్రేడ్‌కు కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి?

నెల్లూరు రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త దేశంలో ఉన్న పారిశ్రామిక శిక్షణ సంస్థల(ఐటీఐ)ల ఆధునికీకరణకు కేంద్రం తీసుకుంటున్న చర్యలు ఏమిటని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారం లోక్‌సభలో ఈ మేరకు ఐటీఐలకు సంబంధించి పలు వివరాలపై ఆరా తీశారు. దేశంలో ప్రస్తుతం ఎన్ని పారిశ్రామిక శిక్షణా సంస్థలు ఉన్నాయని వివరాలు కోరారు. వీటిని అభివృద్ధి చేసేందుకు నీతీ ఆయోగ్ చేపడుతున్న చర్యలు వివరించాలన్నారు. ఐటీఐలను పరిశ్రమ చాంబర్లు, కంపెనీలకు అప్పగించే ప్రతిపాదన ఉందా అని ప్రశ్నించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి రావ్ ఇందర్‌జిత్ సింగ్ సమాధానం ఇచ్చారు. కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ ఐటిఐలు దేశంలో ఉన్న ఐటీఐల ద్వారా యువత కోసం క్రాఫ్ట్స్‌మెన్ శిక్షణ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం, దేశవ్యాప్తంగా 14,615 ఐటిఐలు ఉండగా, వాటిలో 3,316 ప్రభుత్వ ఐటీఐలు, 11,299 ప్రైవేట్ ఐటీఐలు పనిచేస్తున్నాయని వివరించారు. నీతీ ఆయోగ్ నైపుణ్యాభివృద్ధి రంగంలో దీర్ఘకాలిక విధానాల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యూహాత్మక, సాంకేతిక మార్గదర్శకత్వాన్ని అందిస్తోందని చెప్పారు. జనవరి 2023లో, నీతీ ఆయోగ్ "ట్రాన్స్ఫార్మింగ్ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్(ఐటిఐ)" అనే నివేదికను ప్రచురించిందన్నారు. ఈ నివేదిక ద్వారా ఐటీఐల అడ్మినిస్ట్రేషన్, మౌలిక సదుపాయాలు, పాఠ్యాంశాలు, ఫైనాన్సింగ్, రిపోర్టింగ్, రిడ్రెసల్, విద్యార్థి మద్దతు సేవలలో మార్పులకు సంబంధించి ఏడు ప్రధాన అంశాలపై సిఫార్సులను అందించిందన్నారు. దేశంలో వృత్తి శిక్షణ నాణ్యతను పెంపొందించేలా పారిశ్రామిక శిక్షణ సంస్థలను అప్‌గ్రేడ్ చేయడానికి 2025 మే నెలలో, కేంద్ర కేబినెట్ ఒక జాతీయ పథకాన్ని, ఐదు జాతీయ ఎక్సలెన్స్ కేంద్రాల ఏర్పాటుకు ఆమోదం తెలిపిందన్నారు. ఈ పథకం కింద ఐటీఐలలో శిక్షణ నాణ్యతను మెరుగుపరచడం, పరిశ్రమలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు, పరికరాలను ఆధునీకరించడం, ముఖ్యంగా కొత్త, అభివృద్ధి చెందుతున్న రంగాల్లో దీర్ఘకాలి క, స్వల్పకాలిక కోర్సులను ప్రవేశపెట్టడం, డిమాండ్ ఆధారిత నైపుణ్యం, మెరుగైన ఉపాధి ఫలితాల కోసం పరిశ్రమలతో అనుసంధానాన్ని బలోపేతం చేయడం, వృత్తి విద్యలో శిక్షకులు, నాయకత్వం కోసం జాతీయ నైపుణ్య శిక్షణా సంస్థల సామర్థ్యాన్ని పెంచడం వంటివి చేపడతారన్నారు. ఈ పథకాన్ని యాంకర్ ఇండస్ట్రీ పార్టనర్స్‌ల భాగస్వామ్యంతో ఏర్పడిన ప్రత్యేక ప్రయోజన కార్యక్రమం ద్వారా అమలు చేస్తామన్నారు.

గోశాలకు గరుకు స్తంబాలు వితరణ

రాపూరు ఆగష్టు 6 ప్రభాతవార్త రాపూరు మండలంలోని పెంచల కోన లో ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని పెనుశిల లక్ష్మీనర సింహస్వామి గోశాల నందు కలువాయి మండల వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ సోమిశెట్టి మహేష్ కుమార్ ఆధ్వర్యంలో వారితో పాటు మరో 5 మంది దాతల సహకారంతో గరుకు స్తంబాలను వితరణ చేయడం జరిగింది. రీజియన్ చైర్‌పర్సన్ అవేర్‌నెస్ విజిట్ కార్యక్రమంలో భాగంగా అమ్మవారి సేవ గోసేవ కార్యక్రమాలు నిర్వహిస్తు గోవులకు సౌకర్యంగా ఉండేందుకు 69 వేలు విలువ చేసే 6 గరుకు స్తంబాలను దేవస్థానం వారి సహకారంతో గోశాలకు అందించడం జరిగిందని వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో ముందుగా గోవులకు పూజలు నిర్వహించి తినుబండారాలు అందజేశారు. ఈకార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులురెడ్డి, అదే విదంగా వాసవీక్లబ్ ఇంటర్ నేషనల్ గవర్నర్ చూండిరి గాయత్రి, జిల్లా సెక్రటరీ మారుటూరి రాఘవేంద్రరావు, ఉప్పల నూకేశ్వరరావు, రీజియన్ సెక్రటరీ సునీత దంపతులు ,కొలపర్తి సురేష్, కొమ్మూరి హజరత్‌బాబు కొలపర్తి కళ్యాణ్,ఉప్పాల సాయికుమార్ దంపతులు పాల్గొన్నారు.

తల్లిపాలతో శశివుకు పరిపూర్ణ ఆరోగ్యం

సీతారామపురం ఆగష్టు 6 ప్రభాతవార్త శిశువుకు తల్లిపాలతో పరిపూర్ణమైన ఆరోగ్యం వస్తుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షేక్ ,షానుఅన్నారు. ఆమె బుధవారం సింగారెడ్డిపల్లి, అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాలవారోత్సవంలో పాల్గొని మాట్లాడారు. నవజాత శిశువు పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలుఇవ్వడం చాలా శ్రేయస్కరమని అన్నారు. తల్లిపాలు బిడ్డకు ఇచ్తే తొలి టీకా అని కనీసం 6 నెలలు పాటు బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. ఆ తరువాత తల్లిపాలతోపాటుఅనుంబంధ పోషకాహారాన్ని అందించాలని తల్లిపాలలో అనేక పోషకాలు బిడ్డకు లబిస్తున్నందునగర్భవతులు బాలింతలు తల్లిపాల ఆవశ్యకతపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి వెంకటేశ్వరరాజు, ఎఎన్ఎం, వెంకటరత్నమ్మ,అంగన్‌వాడీ కార్యకర్త పావనీ,ఆశావాలింటర్లు, అంగన్‌వాడీ ఆయాలు,తల్లులు,గర్భిణిలు బాలింతలు పాల్గొన్నారు.

అంత్యక్రియలు నిర్వహించాలంటే నరకం చూడాల్సిందే

చంద్రమౌళి నగర దుస్థితి

మనుబోలు ఆగష్టు 6 ప్రభాతవార్త మనుబోలు చంద్రమౌళినగర్‌లో గిరిజనుల అంత్యక్రియలు నిర్వహించాలంటే ఆ ప్రాంత ప్రజలకు నరకం కనబడుతోంది. దారిలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొలాల మధ్యలో దారిలేక తీవ్ర ఇబ్బందులు పడుతు పాడి మోయాల్సిన పరిస్థితి. ఈ సమస్యపై పాలకులకు, మండల స్థాయి అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా ఎవ్వరు పట్టించుకోవడం లేదంటు ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో ఎవ్వరైనా మృతి చెందింతే ప్రజలు హడలిపోతున్నా రు. పాలకులు,అధికారులు స్పందించి స్మశానానికి వెల్లే దారి బాగు చేయించాలని చంద్రమౌ ళి నగర ప్రజలు కోరుతున్నారు.

నేడు కలెక్టరేట్లో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 6, ప్రభాతవార్త 11వ జాతీయ చేనేత దినోత్సవము పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో ఉదయం 08.30 నుండి నెల్లూరులోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయము వరకు చేనేత ర్యాలీని నిర్వహించి కలెక్టర్ కార్యాలయము లోని తిక్కన, ప్రాంగణంలో చేనేత దినోత్సవం నిర్వహించబడును.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, ఆగస్టు 6, ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 15461క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 36.835టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 300,ఎన్ఎఫ్‌సికి 370, పెన్నా డెల్టాకు2750, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 93.391మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

ప్రభుత్వంపై అపోహలు వద్దు

ఉప్పరపాలెం ఎస్సీ కాలనీ వాసులతో కలెక్టర్ ఆనంద్

ఉలవపాడు, ఆగష్టు 6, ప్రభాతవార్త కరేడు ప్రాంతంలో నెలకొల్పనున్న ఇండోసోల్ సోలార్ పరిశ్రమకు కావాల్సిన భూ సేకరణ విషయంలోను, రెండు మూడు గ్రామాల తరలింపు విషయంలోను ప్రభుత్వంపై ప్రజలలో నెలకొన్న అపోహలను నివృత్తి చేయడానికి ప్రభుత్వం వారికి అందించే నష్టపరిహారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద లభించే వెసులుబాటులు వసతులు గురించి తెలియజేయడానికి మీ గ్రామ వచ్చానని జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. కరేడు శివారు గ్రామం ఉప్పరపాలెం ఎస్సీలో బుధవారం ఆయన పర్యటించారు. గ్రామంలో తిరిగి ఇళ్ల నిర్మాణం, వాతావరణ పరిస్థితులను గమనించారు. అనంతరం ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ వారికున్న అనుమానాలను ఒక్కొక్కటగా సమాధాన పరుస్తూ సుమారు గంటపైనే వారితో గడిపారు. పరిశ్రమ ఏర్పాటులో భాగంగా ఉప్పరపాలెం ఎస్సీ కాలనీ తరలించే పరిస్థితి ఏర్పడిందని అందుకు గాను మీరు కోరిన చోట గ్రామ నిర్మాణం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని గ్రామస్తులకు తెలిపారు. ఒక కార్డులో 18 సంవత్సరాలు దాటిన వారు ఎంత మంది ఉన్నా వారిని ఒక్కొక్క కుటుంబంగా పరిగనించి ఒక్కొక్కరి కి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ చట్టం ప్రకారం లభించాల్సి న వసతులన్నీ కల్పించబడతాయని కాలనీ వాసుల కు వెల్లడించారు. ఒక కుటుంబానికి 5 సెంట్లు ఇళ్ల స్థలం, నూతన గృహ నిర్మాణం, అందులో ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలు పూర్తిగా కల్పించబడతాయని వాటి బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం ఉంటున్న గ్రామంలోని ఇళ్ల భవనాలు, స్థలాలకు ప్రభుత్వం నిర్ధేశించిన చదరపు అడుగు లెక్క ప్రకారం నిర్ణయించిన ఖరీదుకు రెండు రెట్లు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని కలెక్టర్ తెలిపారు. అంతే కాకుండా జీవన భృతి కొరకు ఒక్కొక్క కుటుంబానికి రూ.6.50 లక్షలు పరిహారంగా అందిస్తారని, వ్యవసాయ భూమి ఉన్న రైతులకు ఎకరాకు రూ.20క్షలు చొప్పున నష్టపరిహారం అందిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ భూమి ఒక వేళ సాగు చేసుకుంటుంటే అట్టివారికి కూడా ప్రభుత్వం కల్పించిన వెసులుబాటు జీవోని ఆధారంగా చేసుకుని వారి కూడా పరిహారం అందించబడుతుం దని అలా కాకుండా చెరువుపోరంబోకు కుంట పోరంబోకులు ఆక్రమించి సాగు చేసుకుంటుంటే అట్టి వారికి ఎలాంటి పరిహారం అందించబడదని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం కరేడులోని సచివాలయంలో జాతీయ రహదారిగాను కొన్ని ఉన్న వ్యవసాయ భూముల రైతులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతు న్న పరిశ్రమల అభివృద్ధికి అందరూ సహకరించాలని అందరి అనుమతితో సమ్మతితో ప్రభుత్వం ఇచ్చిన జీవోలోని భూములను తీసుకుంటామని రైతులు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఒక్కొక్క ఎకరానికి హైవే ఆనుకొని ఉన్న భూములకు 60లక్షలు ప్రభుత్వం కేటాయించిందని ఆపై భూములకు యధావిధిగా 20 లక్షలు చెల్లించబడతాయని కలెక్టర్ చెప్పడంతో రైతులు ఒక్క సారిగా మా భూములు ఇచ్చేది లేదని బహిరంగ మార్కెట్లో ఒక్కో ఎకరా రెండు కోట్లు పైనే పలుకుతుందని కలెక్టర్‌కు స్పష్టం చేశారు. అయితే ఇది తొలి సమావేశం కాబట్టి మరో రెండు మూడు సమావేశాల్లో హైవే పక్కన భూముల విషయంలో ఒక అవగాహనకి వద్దామని చెప్పడంతో రైతులు అంగీకరించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా ఇప్పటికే 80 మంది రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని వారికి బుధవారం వారిఖాతాల్లో భూ పరిహారం నగదు జమ ఉంటుందని మూడు కోట్ల వరకు చెల్లింపులు జరిగినట్లు ఆయన తెలిపారు. ఇంకా 100 నుండి 150 రైతులు స్వచ్ఛందంగా వారి భూములు ఇచ్చేందుకు ముందుకు రావడంతో వాళ్లతో సంప్రదింపులు జరుగుతున్నాయని తెలిపారు. కలెక్టర్ వెంట తెలుగుగంగ డిప్యూటీ కలెక్టర్ మురళి, కరేడు భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ రాజశేఖర్, కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ఉన్నారు.

రెవెన్యూ డివిజన్ ఇంకెప్పుడు: యుడీఎఫ్

ఉదయగిరి, ఆగష్టు 6, ప్రభాతవార్త ఉదయగిరి నెల్లూరు జిల్లాలో అన్నింటా వెనుకబడిన ఉదయగిరి నియోజకవర్గం పాలనాపర అంశాల్లోనూ వెనుకంజలో ఉండడం ఈ ప్రాంత ప్రజలు తలవంపుగా భావిస్తున్నారని ఉదయగిరి డవలప్‌మెంట్ ఫోరం ఒక ప్రకటనలో పేర్కొంది. ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయగిరి ఎస్టీ కాలనీలో పర్యటిస్తూ ఉదయగిరి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు గురించి విలేకర్ల వద్ద ప్రస్తావించడం శుభపరిణామం అని యూడీఎఫ్ ప్రకటించింది. ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గాన్ని గత ప్రభుత్వం ముక్కలు చేసి రెవెన్యూ డివిజన్ కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులో లేకుండా చేసిందని ఫోరం ప్రతినిధులు వి.శ్రీరామచంద్రమూర్తి, ఎస్‌కే ఎండీ ఖాజా ఆరోపించారు. సీతారాంపురం ఉదయగిరి మండలాలను 75 కి.మీ దూరంలోని ఆత్మకూరు డివిజన్లో వరికుంటపాడు, కొండాపురం మండలాలను 70 కి.మీ దూరంలోని కందుకూరు డివిజన్లో, దుత్తలూరు, వింజమూరు, కలిగిరి, జలదంకి మండలాలను 70 కి.మీ దూరాన గల కావలి డివిజన్లో కలిపి మూడు ముక్కలాట ఆడిందన్నారు. వెనుకబడిన ఉదయగిరి ప్రాంత మెట్ట మండలాలను కలిపి జిల్లా చేయమని ఉదయగిరి జిల్లా సాధన కమిటీ ఒక వైపు ఉద్యమాలు చేస్తూ గోలపెడుతుంటే ప్రభుత్వాలు పట్టించుకోకపోగా తిరోగమన చర్యలకు పూనుకోవడం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలు, డివిజన్లు, మండలాలను పునర్వ్యవస్థీకరించేందుకు మంత్రి వర్గ ఉప సంఘాన్ని నియమించి ఉండడంతో ఉదయగిరి రెవెన్యూ డివిజన్ ప్రతిపాదన విషయమై పోరాడాలని వారు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ను కోరారు. ఎటువంటి పొరపాటు జరగకుండా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ఉదయగిరి రెవెన్యూ డివిజన్ మంజూరు చేయించాలని కోరారు.

పీ4 పథకంతో గిరిజన కాలనీలకు కొత్త రూపు తెస్తాం

- సీఎస్ఆర్ నిధులన్నీ కాలుష్యాన్ని భరిస్తున్న సర్వేపల్లి ప్రజలకే ఖర్చు చేయాలి

- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

ముత్తుకూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త ముత్తుకూరులోని గొల్లవీధి గిరిజన కాలనీని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు చేపట్టిన పీ4 కార్యక్రమానికి సర్వేపల్లి నియోజకవర్గంలో విశేష స్పందన లభిస్తోందన్నారు. ముత్తుకూరు పంచాయతీ అభివృద్ధి బాధ్యత చేపట్టిన అదానీ కష్ణపట్నం పోర్టు రూ.7.15 కోట్లతో పనులు చేయనున్నామన్నారు. రూ. 2.50 కోట్లతో శ్మశానం అభివృద్ధి, రూ.2.65 కోట్లతో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచనున్నారు. రూ.2 కోట్లతో 435 ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. జిల్లా పరిషత్ హైస్కూలును రూ.7 కోట్లతో సుందరంగా తీర్చిదిద్దేందుకు బీపీసీఎల్ కంపెనీకి ప్రతిపాదన పెట్టామని తెలిపారు. సెంబ్ కార్ప్ కంపెనీ రూ.1.95 కోట్లతో సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన పరికరాలను అందించిందిం చామన్నారు. పొదలకూరులో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ ఆ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని అన్నారు. డయాలసిస్ సెంటర్‌లో ప్రభుత్వం 5 బెడ్లు ఏర్పాటు చేస్తే మరో 3 బెడ్లను ఎస్ఈఐఎల్ కంపెనీ ఏర్పాటు చేసిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 40 మినరల్ వాటర్ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేస్తోందన్నారు. గిరిజన కాలనీలను కంపెనీలు దత్తత తీసుకునేలా ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఏ కంపెనీ అయినా తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సర్వేపల్లి నియోజకవర్గంలోనే సీఎస్ఆర్ నిధులు ఖర్చుపెట్టాలని స్పష్టం చేశామన్నారు. వైసీపీ పాలనలో పేదల ఇళ్లను అగమ్యగోచరంగా మా ర్చారని, ధనార్జనే ధ్యేయంగా ఆ ఇళ్లను ఎటూ కా కుండా చేశారని ఎద్దేవ చేసారు. ప్రజలు రెండు సార్లు ఓట్లు వేసి గెలిపిస్తే వారి బతుకుల్ని కుప్ప కూల్చేశాడని వాపోయారు. ఏనాడూ సీఎస్ఆర్ నిధు ల కోసం ప్రయత్నం చేసిన పాపాన లేదన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని భూముల రికార్డుల మార్చేయడం, సహజ వనరులను దోచేయడమే పనిగా పెట్టుకున్నారు. అదృష్టవశాత్తు సర్వేపల్లి నియోజకవర్గంలో మంచి అధికారుల టీం అందుబాటులో ఉందన్నారు. ప్రజలకు మంచి పాలన అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి, పలు గ్రామాల టిడిపి నాయకులు, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కూల్ కాదు.. టీడీపీ పార్టీ స్కూల్

వీఆర్ మున్సిపల్ స్కూల్‌ను పార్టీ కేడర్ కోసం హైజాక్ చేసిన మంత్రి నారాయణ

పార్టీ క్యాడర్‌కే విఆర్ స్కూల్లో అడ్మిషన్లు

పేద విద్యార్థులకు విఆర్ స్కూల్లో నో అడ్మిషన్

నెల్లూరు రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్రంలోని విద్యా రంగంపై, ముఖ్యంగా వి ఆర్ మున్సిపల్ స్కూల్లపై టీడీపీ ప్రభుత్వం చేస్తోన్న చర్యలను బహిరంగంగా బట్టబయలు చేశారు. మంత్రి నారాయణ తీరుపై ఆయన విమర్శలు గుర్తించారు. పేదలకు నో అడ్మిషన్ - టీడీపీ నేతల పిల్లలకే "వీఆర్మీ సీట్లు?" వి.ఆర్ మున్సిపల్ స్కూల్‌ను ప్రైవేటు జాగీరుగా మార్చిన మంత్రి నారాయణపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా నూతన హంగులతో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన విఆర్సి స్కూల్‌లో టిడిపి నాయకులు అడ్మిషన్లు ఇచ్చి పేద విద్యార్థులను ఎంట్రీ విధానం తీసుకొచ్చారని దేశ చరిత్రలో ఎక్కడ ఇలాంటి సంస్కృతి లేదన్నారు. టిడిపికి ఓటు వేసిన వారికే సీట్లు కేటాయించడం ఏంటి అని ఆయన ప్రశ్నించారు. వి ఆర్ స్కూల్ పరిసర ప్రాంతాల్లో ఉన్న పేద విద్యార్థులకు నో ఎంట్రీ బోర్డు పెట్టి మరి ఎక్కడి నుంచో వారి పార్టీ సంబంధించిన వారి పిల్లలకే సీట్లు కేటాయించడం సరికాదన్నారు. ఈ విధంగా సీట్లు వాళ్ల పార్టీ కార్యకర్తలకు ఇచ్చారు ఆధారాలతో సహా విలేకరులకు చూపించారు వివరించారు. ఒక్క ఆధారాలతోనే మీడియా సమావేశం నిర్వహించినట్టు ఇది ప్రజలందరికీ తెలియాల్సిన విషయం అని అన్నారు. మంత్రి నారాయణ విద్య వ్యవస్థలో ఓటు బ్యాంకుగా వాడుతున్నారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తేనే రోడ్డుపైన తిరిగే పరిస్థితి ఉంటుందని కండువా కప్పుకున్న వారే అన్ని పనులు జరిగేలా ఈ ప్రభుత్వం ఓ విధానం తీసుకొచ్చే పరిస్థితి రాబోయే రోజుల్లో ఉంటుందేమో అని ఆయన అన్నారు.

మిగతా 2 పేజీలో

ఘనంగా టిడిపి సీనియర్ నాయకులు రాగల శివకృష్ణ జన్మదిన వేడుకలు

ముత్తుకూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త: మండల టిడిపి సీనియర్ నాయకులు రాగల శివకృష్ణ జన్మదిన వేడుకలను అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గిరిజనులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాకాటి చంగయ్య,లేబూరు రవిచంద్ర, కర్ణం రాజేష్‌లు వేర్వేరుగా మాట్లాడుతూ పంచాయితీలో ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ అందరిని కలుపుకుని పోతూ సీనియర్ టిడిపి నాయకులు రాగలకృష్ణ జన్మదిన సందర్భంగా గిరిజనులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. టిడిపి పార్టీలో క్రియాశీలక పాత్రపోషిస్తూ అందరిని కలుపుకు పోతూ పంచాయతీ అభివృద్ధికి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిసహాయ సహకారంతో పంచాయతీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన భవిష్యత్తులో ఎన్నో పదవులు అలంకరించాలని గ్రామస్తులు కోరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పురిని మహేష్, మక్కిమహేష్, మేని సుబ్రహ్మణ్యం, మల్లికార్జున్, మధు, వేణు తదితరులు పాల్గొన్నారు.

అయ్యవారిపల్లి సచివాలయ సిబ్బందిపై ఎంపిడిఓ ఆగ్రహం

సీతారామపురం ఆగష్టు 6 ప్రభాతవార్త : పేదరిక నిర్మూలనలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి '4 పదకంలో భాగంగా సీతారామపురం మండలంలో పి '4కి సర్వే వేగవంతం చేయాలని ఎంపిడిఓ ఎం.సాయి ప్రసాద్ తెలిపారు. బుధవారం మండలంలోని అయ్యవారిపల్లి సచివాలయం తనీఖి చేసిన పి '4 సర్వే రికార్డులను పరిశీలించారు. అయ్యవారిపల్లి సచివాలయం పరిధిలో 167 మందిని సర్వే చేయాల్సి వుండగా కేవలం ఇద్దర్ని మాత్రమే సర్వే చేశారని సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సీతారామపురం మండలంలో పి 4' సర్వేపై అతి తక్కువ సర్వే చేసిన అయ్యవారిపల్లి సచివాలయ సిబ్బంది సర్వే పై నిర్లక్ష్యం చేస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు.

మండల విద్యాశాఖాధికారి షేక్ మస్తాన్‌వలిని సన్మానించిన ఎంఈఓలు

ఉదయగిరి, ఆగష్టు 6, ప్రభాతవార్త : ఉదయగిరి మండల విద్యాశాఖాధికారి 1గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న షేక్ మస్తాన్‌వలి ఉన్నతాధికారులు మండల విద్యా శాఖ అధికారిణి నియమించడంతో మం డల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్‌వలి గురు వారం బాధ్యతలను నూతన మండల విద్యాశా ఖాధికారి టి.వెంకటేశ్వర్లుకి అప్పగించ డమైంది. తదుపరి మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్‌వలిని ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారులు తోట శ్రీనివాసులు, టి.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి ఐదు సంవత్సరాలుగా మండల విద్యాశాఖ అభివృద్ధికి అన్ని వేళలా అహర్నిశలు కృషి చేసిన మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్‌వలిని కొనియాడుతూ ఘనంగా సన్మానించారు.

మాజీ సొసైటీ డైరక్టర్ మృతి

వింజమూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త : వింజమూరు మండలం చాకలకొండ గ్రామ నివాసి ప్రముఖ వైఎస్సార్‌సీపీ నాయకులు మాజీ వింజమూరు సొసైటీ డైరక్టర్ పైడిమల్ల మాలకొండయ్య(70) అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఈయన గత కొంత కాలంగా అనారోగ్యంతో ఉన్నారు. ఈయన మృతి చెందిన విషయం తెలుసుకున్న జడ్పీటీసీ సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయ్ కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు అంకెనపల్లి నరసింహులు ఆయన స్వగృహానికి వెళ్లి భౌతిక దేహాన్ని దర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతునికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

శాయిపేట గిరిజన మత్స్యకార సమస్యను తీర్చండి

నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 6, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు గిరిజన ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాపట్ల వెంకటపతి, యానాది మరియు గిరిజన సంఘాల రాష్ట్ర ప్రతినిధులు, మత్స్యకార సభ్యులు ,కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్ వినతిపత్రం అందించారు . శాయిపేట పంచాయతీ గిరిజన మత్స్యకార సహకారసంఘం సొసైటీ, ఈ సంఘం 1989 సంవత్సరంలో ఏర్పాటు చేసుకుని రిజిస్ట్రేషన్ పొందియున్నాము అని సహకార సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ 75 సహకార సంఘం లో 127 మంది సభ్యులు ఉన్నారని. ఇందులో గల నలుగురు సభ్యులు కుట్రపూరితంగా మాకు వ్యతిరేకంగా మాట్లాడుతూ మా సహకార సంఘం చేసే కార్యకపాలను ఆటంకపరుస్తున్నారు అని ఈ సహకార సంఘం యొక్క కార్యకలాపాలను గ్రామ అగ్రకులస్తులైన సోమినేని రాజా, ఉన్నం నవీన్, సోమినేని శ్రీధర్, కుంకుమోహన్ రావు విలేఖరి కొప్పర్తి సురేష్ అనే వ్యక్తులు సహకార సంఘ సభ్యులైన ఒకే కుటుంబంవారిని ప్రోత్సహించి మా సంఘాన్ని బద్నాం చేయాలని కుట్ర జరుగుతుంది అని నిన్న సొసైటీ సభ్యులు అందరం తీర్మానించుకుని చెరువులో చేపలు పడుతుండగా సహకార సంఘం సభ్యులైన తలపల పోలయ్య తండ్రి పెద్ద వెంగయ్య,తలపల ఎర్రబ్బాయి, తలపల మాల్యాద్రి, పోట్లూరి సుబ్రహ్మణ్యం అనే నలుగురు సొసైటీలో ఉంటూ గ్రామస్తులైన అగ్రకులం వారి అండతో నిబంధనలకు విరుద్ధంగా విడిగా చెపలు పట్టి మేమే అమ్ముకుంటాం అని మా మెజారిటీ సభ్యుల మీద దౌర్జన్యం చేస్తున్నారు జేసీకి తెలిపాయరు, అగ్రకులస్తుల మీద చట్టపరమైన చర్యలు తీసుకుని మా సహకార సంఘం కార్యక్రమాన్ని సజావుగా చేసుకునే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.

పాదలకూరులో శ్రీ గంగమ్మ తల్లి కొలుపు మహోత్సవం

- 08 నుంచి 10వ తేది వరకు వైభవంగా నిర్వహణ

పొదలకూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త : పట్టణంలోని శివాలయం వీధిలో వెలసి, భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతూ, మహా మహిమాన్వి తమైన గ్రామ శక్తిగా పూజలందుకుంటున్న శ్రీ గంగమ్మ తల్లి కొలుపు మహోత్సవం 08 నుంచి 10వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు, యాదవ సోదరులు ఒక ప్రకటనలో తెలిపారు. 8 తేది శుక్రవారం ఉదయం 7:30 గంటలకు కుంకుమపూజ, పుణ్యాహవచనం, అభిషేకం, సహస్రనామార్చన, మధ్యాహ్నం 2:00 గంటలకు ఆచారం తెలియజేయుట, సాయంత్రం 3:00 గంటలకు అమ్మవారి పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. 9 తేది శనివారం ఉదయం 8:00 గంటలకు అమ్మవారి పూజా కార్యక్రమం ఉదయం 11:00 గంటలకు పోతురాజు ముగ్గుకి దిష్టి తీర్పు రాత్రి 7:00లకు అమ్మవారి గ్రామోత్సవం రంగురంగుల విద్యుదీపాలంకర ణలతో, తప్పెట్ల చప్పుళ్లతో, కొమ్ముల వాళ్ళ వాయిద్యములతో, బాణా సంచా వెలుగులలో యాదవ రాజుల వీర తాళ్ళ అడుగులతో గంగమ్మతల్లి గ్రామోత్సవం అత్యంత వైభవోపేతం గా జరుగుతుందన్నారు. 10వ తేది ఉదయం 7:00 గంటలకు అమ్మవారి పూజా కార్యక్ర మాలు, ఉదయం 11:00 గంటలకు అమ్మవారికి ముగ్గు దిష్టి తీర్పు, మధ్యాహ్నం 2:00 గంటలకు బోనాల ఊరేగింపు, మధ్యాహ్నం 2:30 గంటలకు గ్రామ పొంగళ్ళు నిర్వహిస్తారన్నారు. కావున భక్తులందరు ఈ మూడు రోజులు అత్యంత వైభవంగా జరుగు గంగమ్మతల్లి కొలుపు మహోత్సవంలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి, తీర్థ ప్రసాదములు స్వీకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

మసునూరు రైల్వే బ్రిడ్జ్ సమీపంలో రైలు కింద పడి వ్యక్తి మృతి

కావలిరూరల్,ఆగష్టు6ప్రభాతవార్త : కావలి రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని మసునూరు వద్ద నిర్మాణంలో వున్న అండర్ బ్రిడ్జ్‌కి సమీపంలో మూడవ లైనులో కెమి 221/సి,27/సి 26 పోస్టుల మధ్య గుర్తుతెలియని సుమారు 65 నుండి 70 సంవత్సరాల వయస్సు వున్న మగ వ్యక్తి రైలు కింద పడి మరణించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.మృతుడు గోధుమ రంగు నిండు చేతులు చొక్కా మరియు గ్రీన్ కలర్ లుంగీ దరించి వున్నాడన్నారు. గ్రీన్ కలర్ లుంగీపై పసుపు పూల డిజైన్ కలిగిన లుంగి దరించి వున్నాడన్నారు. సదరు వ్యక్తి వద్ద చెతి కర్ర మరియు బూడిద రంగు టవల్‌పై తెలుపు గితలు వున్నాయని చెప్పారు. బ్రౌన్ కలర్ వాకర్ కంపెని చెప్పులు వున్నాయని మృతుని ఆచూకి తెలిసిన వారు కావలి రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు. కేసును కావలి జిఆర్ పిఎస్ఐ కె. వెంకట్రావు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ స్కూల్ కాదు.. టీడీపీ పార్టీ స్కూల్

మొదటి పేజీ తరువాయి

264 మంది టీడీపీ నేతలు చెప్పిన పేర్లకే సీట్లు..

నెల్లూరు రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త స్థానిక పేద పిల్లలకు నో అడ్మిషన్ బోర్డు ప్రైవేట్ స్కూల్స్ నుంచి కార్పొరేట్ విద్యార్థులకే 669 సీట్లు!" కేటాయించారన్నారు. టిడిపికి ఓటేసినవారికే ఈ రాష్ట్రంలో జీవించేందుకు హక్కు అనే విధంగా నెల్లూరు నగరంలో పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. ప్రతి ప్రభుత్వ పథకం టీడీపీ వర్గీయులకు మాత్రమే అన్న చందంగా మంత్రి నారాయణ వ్యవహరిస్తున్నారని అన్నారు.పెయింటింగులతో స్కూల్ అభివృద్ధి కాదు.. టీచింగ్ ఉండాలి! డీఎస్సీలో పోస్టులే లేకుండా విద్య రంగాన్ని నిర్వీర్యం చేసిన ఘాటు విమర్శించారు. 22 హైస్కూల్లు, 53 ప్రైమరీ స్కూల్లలో టీచర్ల కొరత - ప్రభుత్వం ఏం చేస్తోంది అని ప్రశ్నించారు. వీఆర్సీ స్కూల్‌కు అవసరమైన 80 మంది టీచర్లు లేరు - డిప్యూటేషన్, క్లస్టర్ ఇన్చార్జ్, సచివాలయ సిబ్బందితో నడిపిస్తున్న పరిస్థితి దారుణం అన్నారు. 15 కోట్ల సిఎస్ఆర్ ఫండ్ పేరుతో స్కూల్ అభివృద్ధి కాదు - నారాయణ స్కూల్ బస్సుల అద్దెకి రూ.1.2 లక్షలు చెల్లించడం ఏంటి అని ప్రశ్నించారు. ఇది ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం కాదా..? అన్నారు. వి ఆర్ స్కూల్ పుస్తకాలపై నారాయణ బొమ్మలు ఎందుకని ప్రశ్నించారు డొనేషన్ ఇచ్చినంత మాత్రాన వారి గొప్పలు ప్రభుత్వ పాఠశాల పుస్తకాలపై అవసరమా అని ఆయన అన్నారు. అవసరమైతే పుస్తకాలకు డొనేషన్ నేను ఇస్తానని పిల్లలకు చరిత్ర తెలిసే విధంగా వెంకటగిరి రాజా చరిత్ర పిల్లలకు తెలిసే విధంగా ముద్రించాలని హితపలికారు. విధి విధానాలు లేకుండా విఆర్ స్కూల్లో ఏర్పాటు చేస్తున్నారు రేపు టిడిపి ప్రభుత్వం రాకపోతే ఆ విద్యార్థుల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. గతంలో వి ఆర్ కాలేజీని కూడా అదే విధంగా విధివిధానాలు లేకుండా వ్యవహరించి దాన్ని మంత్రి నారాయణ గాలికి వదిలేసారని గుర్తు చేశారు.

వైఎస్సార్సీపీ ఇచ్చిన జీవోలను రద్దు చేసి.. టీడీపీ విద్య విధ్వంసానికి తెర తీసింది!

నాడునేడు పనులను నిర్వీర్యం చేశారంటు ఎమ్మెల్సీ ఆగ్రహం వ్యక్తం చేశారు గత వైసిపి ప్రభుత్వంలో 45,975 పాఠశాలల్లో విద్యా వసతుల కల్పన మంచినీరు విద్యార్థులకు టాయిలెట్స్ తో సహా కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దిన ఘనత జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. అదే ఇప్పుడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో విద్యార్థులకు అనేక పాఠశాలలో మంచి నీటి వసతి కూడా లేదని మిట్టి మిల్స్ విధానం కూడా అధ్వానంగా ఉందని అన్నారు. వి ఆర్ స్కూల్ విధివిధానాలపై ఇకనైనా అధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకుని సరైన దారిలో తీసుకురావాలని తెలిపారు. లేదంటే నగర నియోజకవర్గ పేద విద్యార్థుల తరఫున సిద్ధమని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

ఘనంగా టిడిపి నాయకులు రాగాల శివకృష్ణ జన్మదిన వేడుకలు

ముత్తుకూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త : గ్రామస్తుల సహకారం అభిమానులు ఆదర అభిమానులు మరువలేనని కృష్ణపట్నం టిడిపి నాయకులు రాగాల శివకృష్ణ అన్నారు. బుధ॰వాం॰ బస్టాండ్ సెంటర్లో అభిమా నులు, కార్యక॰ర్తలు శ్రేయోభిలాషులు మధ్య పుట్టి నరోజు వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు రాగాల శివకృష్ణ మాటా ్లడుతూ సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో కృష్ణపట్నం పంచాయతీ అభి. వృద్ధికి కృషి చేస్తామన్నారు. గ్రామ అభివృద్ధికి శక్తివంచన మేరకు గ్రామస్తులను కలుపుకొని వెళ్లి అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింస్తానని హామీ ఇచ్చారు. దీంతో బస్టాండ్ సెంటర్లతో కోలాహలం వాతావరణం నెలకొంది.

తిమ్మాయి పాళెం లొ పొలం పిలుస్తొంది

చేజర్ల ఆగష్టు 6 ప్రభాతవార్త : చేజర్ల మండలంలోని మడపల్లి ,చేజర్ల,తిమ్మాయి పాళెం రైతు సేవా కేంద్రాలలో బుధవారం పొలం పిలుస్తొంది కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమానికి పొదలకూరు ఏడిఎ శివనాయక్ హాజరైయ్యారు. పొలం పిలుస్తొంది కార్యక్ర మంలో రైతులకు పలు సూచనలు సలహాలు అందిం చారు. ఉలవపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర రైతు సంఘం గ్రూప్‌కి డ్రాగో కంపెనీ నుండి డ్రోన్ రైతులకు అందించారు. సబ్సిడీ ద్వారా రైతు వాట 2 లక్షల రూపాయాలు, సబ్సిడీ 8 లక్షల రూపాయాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖాదికారి పి హిమబిందు, డ్రాగో కంపెనీ అదికారులు,బ్యాంకు అధికారులు వ్యవసాయశాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

పాఠశాలలను తనీఖి చేసిన అధికారులు

చేజర్ల ఆగష్టు 6 ప్రభాతవార్త : చేజర్ల మండలంలోని పలు పాఠశాలలను బుధవారం జిల్లా అధికారులు తనీఖిలు నిర్వహించారు.ఈ సందర్భంగా మన బడి,మన భవిష్యత్తు పేజ్ -2లో జరుగుతున్న తరగతి గదుల నిర్మాణాలను సమగ్ర శిక్ష ఆడిషనల్ ప్రాజక్టు కో ఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య జిల్లా అకడమిక్ మానిటిరింగ్ అధికారి సుధీర్‌బాబు పరిశీలించారు. తూర్పు పల్లి ఉన్నత పాఠశాల మమూదూరు చేజర్ల ,ఆదూరుపల్లి జిల్లా ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. జరుగుతున్న పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఏటూరు ఎస్‌సి పాఠశాల తరగతి గదులు పరిశీలించి నూతన తరగతి గదిని మంజూరు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ద్వితీయ విద్యాశాఖాధికారి డిసి మస్తానయ్య,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యుద్ధం వద్దు, శాంతియే ముద్దు

కోవూరు, ఆగసు6 ప్రభాతవార్త : కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో హ్యురోషిమా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్‌కే గౌస్ బాషా మాట్లాడుతూ జపాన్ దేశంలోని హ్యురోషిమా , నాగసాకి నగరాలపై అమెరికా బాంబులు వేసి ఆ రెండు నగరాలను పూర్తిగా సర్వనాశనం చేసిందన్నారు. యుద్దాల వలన అనేక నష్టాలు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీహరి మాట్లాడుతూ యుద్ధం వస్తే గుట్టలుగా ఊర్లే మసి అయిపోతాయన్నారు. హ్యురోషిమా నగరంలో నేటికి కూడా పచ్చి గడ్డి కూడా మొలవదని, ఆ ప్రదేశం స్మశానం తలపిస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని యుద్ధం వద్దు, శాంతియే ముద్దు అని విద్యార్థులకు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి. బాల కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు షేక్, మస్తాన్, ఏ. కోటయ్య, విజయకుమారి, సాయితేజలు హ్యురోషిమా, నాగసాకి డేకు సంబంధించి పలు విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు ఉన్నారు.

దాత సహకారంతో గిరిజనకాలనీలో విద్యుత్ మరమ్మత్తులు

చేజర్ల ఆగష్టు 6 ప్రభాతవార్త : చేజర్ల మండలంలోని మడపల్లి గ్రామంలో గిరిజన కాలనీలో విద్యుత్ మరమ్మత్తులు చేపట్టేందుకు ఆగ్రామానికి చెందిన ఒ దాత స్వచ్ఛంధంగా ముందుకు వచ్చిన వైనం ఇది.గిరిజన కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా నివాస గృహాల పై విద్యుత్ లైన్లు వెలుతుండడంతో పలు సందర్భాలలో ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఆవిద్యుత్ లైన్లు మార్చేందుకు ప్రభుత్వానికి కొంత నగదు చాలానీ రూపంలో చెల్లించాల్సి రావడంతో ఈ నగదు చెల్లించేందుకు బారత్ మహాసీన అద్యక్షుడైన జువ్విగుంట బాబు అంగీకారం తెలిపారు.తాను సొంత నిధులతో విద్యుత్ మరమ్మత్తులు చేపడతానని బుదవారం గిరిజనులకు హామి ఇచ్చారు.దీంతో ఆయన దాతృత్వాన్ని గిరిజనులు ప్రశంసించారు.దీంతో ఎన్నో ఏళ్ళుగా గిరిజన వాసులకు ప్రమాదకరంగా మారిన విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికనట్లు అయింది.

కండలేరులో 23.502 టీయంసీల నీటిమట్టం

కండలేరుడ్యాం(రాపూరు),ఆగష్టు6ప్రభాతవార్త : మండలంలోని కండలేరు జలాశయంలో బుదవారం ఉదయం నాటికి జలాశయంలో 23.502 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జలాశయంలోకి 1250 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వుండగా ,జలాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1840 క్యూసెక్కులు, లో లేవల్ స్యూయిస్ ద్వారా 90 క్యూసెక్కులు,చోప్పున మొత్తం 2040 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

ఆదుపుతప్పి నివాస గృహంలోకి దూసుకోని వెల్లిన లారీ

రాపూరు,ఆగష్టు6ప్రభాతవార్త : జాతియ రహదారి 565పై ఓబులాయపల్లి సమీపంలో బుదవారం లారీ ఆదుపు తప్పి రోడ్డు పక్కనే వున్ననివాస గృహంలోకి దూసుకెల్లింది. చెన్నై నుండి ఉదయగిరికి టెంకాయిల లోడుతో వెలుతున్న లారీ ఆదుపు తప్పి రోడ్డు పక్కనే వున్న దుకాణంలోకి దుసుకెల్లడంతో ఇంటి ప్రహరి గోడ కూలిపోయింది, ఈ ప్రమాదంలో లారీ ముందు బాగం బాగా దెబ్బతినగా ఎవ్వరికీ ప్రమాదం సంబవించలేదు.

మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డిఓ

కొడవలూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త : కావలి ఆర్టీవో వంశీకృష్ణ మండలాల అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తహసిల్దార్, పలు శాఖ అధికారులతో సలహా సూచనలు ఇచ్చారు. అదేవిధంగా ప్రతి మండలంలో రెవెన్యూ సమస్యలు ఉన్నట్లయితే తెలియపరచి ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సారంగపాణి, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మౌలానా గులాం రసూల్ అంత్యక్రియాలలో ఎమ్మేల్యే

కావలిరూరల్,ఆగష్టు6ప్రభాతవార్త : కావలి పట్టణం 10వ వార్డు కసాయి వీదికి చెందిన ముస్లీం మత పెద్ద మౌలానా గులాం రసూల్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మేల్యే దగుమాటి వెంకట కృష్ణా రెడ్డి వారి నివాసానికి చేరుకోని ఆయన భౌతిక కాయాన్ని దర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరమర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం జరిగిన మౌలానా గులాం రసూల్ అంతక్రియాలలో పాల్గొని ప్రార్ధనల్లో పాల్గొని కసాయి వీధిలోని మసీదు నుండి వైకుంఠపురంలోని స్మశానం వరకు వెంట వెళ్లి చివరి ఘట్టం పూర్తయ్యే వరకు వెంట వుండి రసూల్‌పై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మేల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ ఎంతో మందికి విద్యా బుద్దులు నేర్పిన వ్యక్తి రసూల్ అని ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. ఆయన బాటలో అందరూ నడవాలని కోరారు. ఈయన వెంట పలువురు ముస్లీం సోదరులు వున్నారు.

బిజేపి కావలి పట్టణ బిట్ 2 ఆధ్యక్షునిగా లక్కరాజు బాస్కర్

కావలిరూరల్,ఆగష్టు6ప్రభాతవార్త : కావలి పట్టణ బిట్ 2 ఆధ్యక్షునిగా లక్కరాజు బాస్కర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భగా కందుకూరి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత,రాష్ట్ర బిజేపి సహ కోశాధికారి కందుకూరు వెంకట సత్యనారయణ, జిల్లా సహ కోశాధికారి,అసెంబ్లీ కన్వినర్ సివిసి సత్యం, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకోండ మాల్యాద్రీ, రాష్ట్ర ఈసి మెంబర్ వింత రంగారెడ్డిలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని నమస్కార్ లాడ్జ్‌లో బుదవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కందుకూరు వెంకట సత్యనారయణ, బెల్లంకోండ మాల్యాద్రీలు మాట్లాడారు. రాష్టంలోని కూటమి ప్రభుత్వానికి నిధులు మంజూరు విషయంలో బిజేపి కీలక పాత్ర పోషిస్తుందని తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ కావలి బిట్టు 2 ఆధ్యక్షునిగా లక్కరాజు భాస్కర్‌ను బిజేపి జిల్లా ఆధ్యక్షులు వంశీధర్ రెడ్డి ఏకగ్రీవంగా నియమించడం జరిగిందన్నారు. ఈ నెల 13వ తేది రాష్ట్ర బిజేపి ఆధ్యక్షుడు పివిఎన్ మాధవన్ నెల్లూరు వస్తున్న సందర్భంగా కావలి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

త్వరలోనే నూతన రేషన్ కార్డులు, ఇళ్ల పట్టాలు పంపిణీ తహసిల్దార్

కొడవలూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అర్హులైన పేదవారికి రేషన్ కార్డులు అందించి తద్వారా రేషన్ సరుకులు అందించాలని ఆలోచనతో శ్రీకారం చుట్టారని తహసిల్దార్ కె. స్ఫూర్తిపూర్తి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలోనే రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలకు, ఇళ్లకు పట్టాలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరుగుతుంది అని ఆమె తెలియజేశారు. అదేవిధంగా మండలంలోని పేద ప్రజలకు ఇచ్చే రేషన్ పంపిణీలో అవకతవకలు జరిగినట్లయితే అలాంటి వారిని ప్రజలు గుర్తించి స్థానిక గ్రామ రెవెన్యూ అధికారులకు తెలియపరచండి పూర్తి స్థాయిలో పరిశీలన చేసి పై అధికారులకు నివేదిక పంపడం తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమైనవి

మనుబోలు ఆగష్టు 6 ప్రభాతవార్త : వెంకటాచలం సెక్టార్ పరిధిలోని పిడూరు పాలెం ఎస్‌టి కాలనీ అంగన్‌వాడీ కేంద్రం నందు తల్లిపాల వారోత్సవాలు బుధవారం నిర్వహించినట్లు సిడిపిఒ విజయలక్ష్మీ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలలు ప్రతి సెంటర్‌లో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తప్పకుండా ఇవ్వాలని అన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ ఆదినారాయణమ్మ, ఎంఎల్‌హెచ్ పి రమ్మ , ఎఎన్ఎం రాజేశ్వరీ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రావుల కొల్లులో తల్లిపాల వారోత్సవాలు

రేబాలలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

బుచ్చి ఆగష్టు 6 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల సెక్టార్ పరిధిలోని రేబాల పంచాయితీలోని రేబాల హెచ్‌డబ్ల్యూలో సూపర్‌వైజర్ పద్మావతి నేతృత్వంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతు ప్రపంచ ఆరోగ్య సంస్థ యూనిసెఫ్ తీర్మానాలను అనుసరించి కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య సంక్షేమ మంత్రిత్య శాఖ వారి మార్గదర్శకాలు అనుసరించి తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి తల్లి బిడ్డకు పాలు ఇవ్వాలని , ముర్రుపాలు బిడ్డలకు ఎంతో ఆరోగ్య కరమని ఆమె పేర్కున్నారు. బిడ్డకు తల్లిపాలు ఎదుగుదల కూడా బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లులు తీసుకోవాల్సిన పోషకాహారాలు, గర్భవతులు తీసుకోవాల్సిన పోషకాహారాలు ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో మహిళా పోలీసు వి.ప్రవీణ, ఎస్‌కె,ఖస్మా, ఎంఎల్‌హెచ్, అంగన్‌వాడీ టీచర్లు అనీలమ్మ, ఎం.అనిత, ఎస్‌కె.అఫీరిన్, ఎస్‌కె.షమీమ్, సిహెచ్ భారతీ, ఆశావర్కర్ తదితరులు పాల్గొన్నారు.

స్కాన్ సెంటర్లను తనిఖీ చేసిన జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ అధికారి ఖాదర్‌వల్లి

నెల్లూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త –వైద్యం : నెల్లూరు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిణి ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా లెప్రసీ ఎయిడ్స్,టీబీ అధికారిడాక్టర్ ఎస్‌కే ఖాదర్‌వల్లి, హెచ్‌ఈఈ నరసింహారావు ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో ఉన్నటువంటి అపోలో, మెడికవర్ హాస్పిటల్స్ లో ఉన్న స్కాన్ సెంటర్లను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా డాక్టర్ ఖాదర్‌వల్లి మాట్లాడుతూ స్క్రీన్ చేసిన ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ వివరాలు పీసీపీఎన్‌డీటీ యాక్ట్ పోర్టల్లో అప్లోడ్ చేయాలని, పీసీపీఎన్‌డీటీ యాక్ట్ నియమాలను తప్పకుండా పాటించాలని సూచించారు. పీసీపీఎన్‌డీటీ యాక్ట్‌కు సంబంధించిన అన్ని రికార్డ్స్‌ను వెరిఫై చేయడం జరిగింది. అంతే కాకుండా అపోలో, మెడికవర్ హాస్పిటల్‌లో ఉన్న పలమనాలజిస్టులు, గైనకాలజిస్టులు, జనరల్ మెడిసిన్ విభాగాల హెచ్‌ఓడీలతో సమావేశం నిర్వహించి ప్రస్తుతం జరుగుతున్న ఇంటెన్సిఫైడ్ టీబీ క్యాంపెయిన్ గురించి, ప్రజెంట్ టీబీ ఎగ్జామినేషన్స్, టీబీ నోటిఫికేసన్స్ గురించి, ఇంటెన్సిఫైడ్ టీబీ క్యాంపెయిన్‌లో భాగంగా వలనబుల్ గ్రూపు మొత్తాన్ని 100 శాతం స్క్రీన్ చేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా టీబీ నివారణ సిబ్బంది, భవ్య సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంపై శిక్షణ

నెల్లూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త –వైద్యం : జిల్లా వైద్య, ఆరోగ్యశాఖఅధికారిణి నెల్లూరు వారి కార్యాలయంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత వారి అధ్యక్షతన జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి డాక్టర్ ఏ.ఉమామహేశ్వరి వారి ఆధ్వర్యంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం గురించి శిక్షణ 2 రోజులు నిర్వహించడం జరుగుతుంది. వ్యాధి నిరోధక టీకాల యొక్క ప్రాముఖ్యత, కోల్డ్ చైన్ మేనేజ్ మెంట్ గురించి, సర్వలైన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక స్టిఫీ వివరించారు. ఈ కార్యక్రమంలో టీఓటీ డాక్టర్ వి.అమరేంద్ర నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

గిరిజనులకు ఇండ్ల స్థలాలు చూపించాలని సీపీఎం నాయకులు కాకి వెంకటయ్య ఆధ్వర్యంలో నిరసన

ఉదయగిరి, ఆగష్టు 6, ప్రభాతవార్త : ఉదయగిరి మండల పరిధిలోని బిజ్జంపల్లి కొత్తపల్లి రోడ్డు మార్గాన ఆర్ అండ్ బి స్థలంలో కొంత మంది గిరిజనులు గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారు అని ప్రభుత్వాలు మారిన వాళ్ల తలరాత మారలేదని వారికి ఇండ్ల స్థలాలు చూపించి వారికి కాలనీలు కట్టేయాలని సీపీఎం నాయకులు కాకు వెంకటయ్య బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మార్గాన 40 కుటుంబాలు డివిజన్‌లు రోడ్డు వెంబడి బతుకుతున్నారని వారికి స్థలాలు చూపించి కాలనీలు కటినంచాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు ఇక్కడికి వచ్చి చూసి వారి దీనగాథ చూసి వారికి వెంటనే ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. అడవి మృగాల మధ్య పాములు, తేళ్ల మధ్య వారి జీవనం సాగుతుందని ,వారికి గట్టి ఇల్లు కట్టించాలని కలెక్టర్‌ని వేడుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని వారికి ఇండ్ల స్థలాలు చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ ఎంపీటీసీ కాకు విజయ, గిరిజన కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

ఉదయగిరి, ఆగష్టు 6, ప్రభాతవార్త : ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం హరిజనవాడ అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేంద్ర పరిధిలోని 12 మంది గర్భవతులకు చీర జాకెట్ అందజేసి సామూహికంగా సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తల్లిపాలు ఎంతో శ్రేష్టకరమని, బిడ్డ పుట్టిన గంట లోపు తల్లి ముర్రుపాలు పట్టిస్తే ఎంతో బలం చేకూరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ లీడర్ చెంద బేగం, అంగన్‌వాడీ కార్యకర్తలు మహాలక్ష్మీ, అంగన్‌వాడీ కార్యకర్త శోభ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి సీడీపీఓగా పుణ్యవతి బాధ్యతలు

ఉదయగిరి, ఆగష్టు 6, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓగా వై.పుణ్యవతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె కృష్ణా జిల్లా మొవ్వ ఐసీడీఎస్ ప్రాజెక్టులో గ్రేడ్–1 సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై ఉదయగిరి సీడీపీఓగా బదిల అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు సమయపాలన పాటిస్తూ ప్రభుత్వం ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సకాలంలో లబ్దిదారులకు అందజేయాలన్నారు. ప్రాజెక్టు పరిధిలోని రెండు అంగన్‌వాడీ కార్యకర్త, 10 హెల్పర్ పోస్టులు భర్తీకి ఆసక్తి గల అభ్యర్థులు పదో తరగతి పాసై ఉండాలి,35 సంవత్సరాలు వయసు దాటి ఉండకూడదు, అలాగే ఎస్సీ, ఎస్టీలకు అయితే ఆయా పోస్టులకు 8 వ తరగతి నుండి అప్లై చేసుకోవచ్చని అన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 26వ తేదీ లోగా దరఖాస్తులు ఉదయగిరి శిశు సంక్షేమ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

కావలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

కావలిరూరల్,ఆగష్టు6ప్రభాతవార్త : రోటరీ క్లబ్ ఆఫ్ కావలి ఆధ్వర్యంలో పాతపూరులోని శ్రీ లక్ష్మీ ఇన్‌సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 35 మంది నర్సింగ్ మరియు ఫిజియోథేరపి విద్యార్థినీ, విద్యార్థులు ఆధ్యాపకులు రక్తదానం చేశారు. ఈ శిబిరంలో కళాశాల సెక్రటరి మరియు కరస్పాండెంట్ డాక్టర్ కె. మాధవ రెడ్డి 47వ సారి రక్తదానం చేశారు. కళాశాల నిర్వాహకులు డాక్టర్ ఆనంద్ కుమార్, డాక్టర్ గోపి కన్నన్ వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు. ప్రముఖ సివిల్ ఇంజనీర్ రక్తదాలకు శీతల పానియాలు, బిస్కట్ ఫ్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి రమేష్ రెడ్డి, సభ్యులు కోండల రావు, గోపికృష్ణ, రెడ్ క్రాస్ ప్రతినిధులు హరినారప రెడ్డి, ప్రసన్న కుమార్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యస్.సీ, యస్,టీ డ్రాప్ అవుట్స్‌ను గుర్తించాలి

కావలిరూరల్,ఆగష్టు6ప్రభాతవార్త : యస్‌సీ, మరియు యస్‌టీ కాలనీలలో వున్న డ్రాఫ్ అవుట్స్‌ను బడి ఈడు పిల్లలను గుర్తించి బడికి పంపాలని జిల్లా యస్‌సీ అండ్ యస్‌టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు ఐ. సాయి ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం వారు తీసుకుంటున్న అధునాతమైన విద్యను పేద పిల్లలందరూ అందుకునే విధంగా ఆయా మండల విద్యాశాఖాధికారాలు ప్రత్యేక స్పేషల్ డ్రైవ్ చేపట్టి బడి బయట వున్న యస్‌సీ, యస్‌టీ పిల్లందరిని బడికి తీసుకోని వచ్చి వారికి మంచి విద్యను అందించాలని కోరారు. తద్వారా ఆయా కాలనీలు కూడా అభివృద్ధి బాటలో వుంటాయన్నారు.

పుట్టినరోజు సందర్భంగ విద్యాసామగ్రి అందజేత

కావలిరూరల్,ఆగష్టు6,ప్రభాతవార్తః కావలి పట్టణ నివాసులు కావలి కాటన్‌స్టోర్ నిర్వాహకులు ఆలా శ్రీహరి,లక్ష్మి మనుమడు ఆలా మేధాన్స్ మొదటి పుట్టినరోజు సందర్భంగ బుదవారం ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలోని సాయినాదుని ఆలయంలో సంయుక్తసేవా సంస్థకు 10వేల రూపాయల విలువకలిగిన విద్యాసామగ్రిని అందజేశారు. ఈసందర్భంగ దాతలు మాట్లాడారు తన మనుమడు పుట్టినరోజు సందర్భంగ పేద విద్యారులకు విద్యాసామగ్రిని అందజేయాలన్న ఉద్దేశ్యంతో అందజేయడం జరిగిందన్నారు. సంస్థ సీనియర్ సభ్యులు ఎంవిఎన్ ప్రసాద్‌రావు పి జాఫర్‌ఖాన్‌లు మాట్లాడారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ చేపట్టిన పేదరిక నిర్మూలన పి4 కార్యక్రమంలో భాగంగ కావలి శాసనసభ్యుడు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి,కావలి ఆర్‌డిఒ ఎం వంశీకృష్ణల సూచనలతో కావలి పట్టణపరిసరప్రాంతమైన బుడంగుంట గిరిజనకాలనీలో 23కుటుంభాలను సంయుక్త సేవాసంస్థద్వార దాతల సహకారంతో దత్తత తీసుకోన్నామన్నారు. అక్కడ ప్రధానంగ విద్య వైద్యం స్వయం ఉపాదికల్పన అన్న మూడు అంశాలపై 23కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. అతి త్వరలో చేపట్టబోయే నిరక్షరాష్యులను అక్షరాస్యులుగ మార్చే కార్యక్రమానికి తన మనుమడు పుట్టినరోజు సందర్భంగ విద్యాసామగ్రిని అందజేసిన ఆల శ్రీహరి,లక్ష్మి దంపతులకు మరియు వారి కుటుంభసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఆలా మేధాన్స్‌కి సమస్తద్వార పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

బుచ్చి మండలంలో అంగన్‌వాడీటీచర్, సహాయకురాలు పోస్టులకు ధరఖాస్తు చేసుకోండి

బుచ్చి ఆగష్టు 6 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం మండలంలో అంగన్‌వాడీ టీచర్, సహాయకురాలు ఖాళీలకు సంబందించి నోటీపికేషన్ విడుదల అయిందని మండలంలోని కాళాయకాగోల్లు (ఎస్‌టి) అంగన్‌వాడీ సెంటర్‌లో టీచర్ పోస్టు, మరియు కాళాయకాగోల్లు (మైయిన్)అంగన్‌వాడీ సెంటర్‌లో సహాయకు రాలు, ఇస్కపాళెం పంచాయితీలోని కొత్తకాలనీ అంగన్‌వాడీ సెంటర్‌లో సహాయకురాలు మరియు ఖాజానగర్ (2) అంగన్‌వాడీ సహాయకురాలు,ఖాళీగా ఉన్నాయని సూపర్‌వైజర్ పద్మావతి పేర్కున్నారు. ఈ ఖాళీలకు ఎవరైనా అర్హత కలిగి ఉండి ధరఖాస్తు చేసుకునేవారు కోవూరు ప్రాజక్టు ఆఫీసులో సంప్రదించాలని ఆమె సూచించారు.

ఖైదీలు మంచి ప్రవర్తనతో నడుచుకోవాలి

కావలిరూరల్,ఆగష్టు6,ప్రభాతవార్తః ఖైదీలు చెడువ్యసనాలకు మాదకద్రవ్యాలకు దూరంగవుండి మంచి ప్రవర్తనతో నడచుకొని సమాజంలో గౌరవంగ ఆరోగ్యంగ జీవించాలని డాక్టర్ రవికాంత్ తెలిపారు. కావలి సబ్‌జైలులో బుధవారం స్కాలర్ మెమోరియల్‌ట్రస్ట్ ఆద్వర్యంలో ఉచితవైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిభిరంలో డాక్టర్ సిహచ్ రవికాంత్ పాల్గొని ఖైదీలకు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు సూచనలు ఇచ్చి మందులు పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో కావలి మండలం న్యాయసేవాదికారికసంస్థ లీగల్ యైడెడ్ మెంబర్ ఐ సాయిప్రసాద్,లోక్‌అదాలతో సభ్యుడు ఎం మాలకొండారెడ్డి,పిఎల్ సిహెచ్ ఆశోక్,జైలు సూపరిన్‌టెండ్ చినసుబ్బయ్య,జైలు సిబ్బంది పాల్గొన్నారు.

యుద్ధాలు మానవ వినాశనానికి కారకాలు

కావలిరూరల్,ఆగష్టు6,ప్రభాతవార్తః యుద్ధాలు మానవ వినాశనానికి కారకాలని స్త్రీలు, బాలలు, వృద్ధులు అనే తారతమ్యాలు లేకుండ మరణిస్తారని డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి,సామాజిక కార్యకర్త ఎం మాలకొండారెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావులు పేర్కొన్నారు. డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆద్వర్యంలో కళుగోలమ్మపేట,కావలి 8వ వార్డులోని మున్సిపల్ ఉన్న తపాఠశాలలో బుదవారం హరోషిమదే కార్యక్రమాన్ని నిర్వహంచారు. ఈసందర్భంగ పలువురు మాట్లాడారు జపాన్‌లోని హిరోషిమపై అమెరిక అణుబా ంబుదాడి అమానుషమని లక్షలాదిమంది మరణించారని యుద్ధాలు మానవ వినాశనానికి కారకాలని అన్నారు. రెండవ ప్రపంచయుద్ధ సమయంలో జపాన్ లొంగలేదని ఆమెరిక హిరోషిమాపై ఆగష్టు 6వతేదీన అణుబాంబు ఉపయోగించిందని దీనివల్ల చరిత్రలో ఎన్నడు చూడని మానవ వినాశనం జరిగిందని కనుక మానవ వికాశానికి శాంతి అవసరమన్నారు. హిరోషిమాపై లిటిల్‌బాయ్ అనే అణుబాంబును నాగసాకిపై ఫ్యాట్‌మాన్ అనే బాంబులను అమెరిక అమానుషంగ ప్రయోగించి అమాయకుల మారణహోమానికి కారణమైందన్నారు. యుద్ధంవల్ల కలిగే నష్టాలు మానవ,ఆర్థిక,సామాజిక,పర్యావరణ పరంగ ఉంటాయన్నారు. హిరోషిమపై అమెరక చేసన అమానుష బాంబుదాడిని పురష్కరించుకొని ఆగష్టు 6వతేదిన ప్రతిఏడాది హిరోషిమ దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. అణుబాంబు అనేది భారి విద్వంశక శక్తి కలిగిన ఆయుధమని నేటి కాలంలో అణుబాంబులు ప్రయోగిస్తే దేశ,దేశాలే నాశనమౌతాయని ప్రజలనుండే శాంతి శందేశాలు పంపించాలనేదె ఈసమావేశాల ఉద్దేశ్యమన్నారు.

యూరియూ వినియోగం తగ్గింపుకు కేంద్రం తీసుకుంటున్న చర్యలు ఎంటీ ..రాజ్యసభలో యంపీ బీదా మస్తాన్ రావు

కావలిరూరల్,ఆగష్టు6ప్రభాతవార్త ; యూరియా వినియోగం తగ్గింపుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఎమిటని రాజ్యసభలో యంపీ బీదా మస్తాన్ రావు ప్రశ్నించారు. ఇందుకు కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల శాఖా సహాయ మంత్రి శ్రీమతి అనుప్రియా పటేల్ సమాదానమిస్తూ 2022.23 అర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో 35.7 మిలియన్ టన్నుల యూరియా వినియోగించారని గుర్తించి, నేల పరిపుష్టి మురియు పంటల నాణ్యతపై దీని ప్రతీకూల ప్రభావాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం విస్తృత చర్యలు చేపట్టిందని తెలిపారు. 2014లో ప్రారంభించిన మట్టి రసాయిన సమతుల్యతను ప్రోత్సహించే మట్టి ఆరోగ్య పథకం కింద దేశవ్యాప్తంగా 25.13 కోట్ల మట్టి ఆరోగ్య కార్డులు జారీ చేయబడినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా 93.781రైతు శిక్షణలు, 6.8 లక్షల ప్రదర్శనలు, 7,425 రైతు మేళాలు, నిర్వహింపబడ్డాయని మంత్రి అనుప్రియా పటేల్ తెలిపారు. నానో యూరియా, బయో ఎరువులు, ఆర్గానిక్ షర్టిలైజర్లు వంటి ప్రత్యామ్నాయ ఎరువులకు ప్రోత్సాహం కల్పించేందుకు 1985 ఎరువుల నియంత్రన అర్డర్ ప్రకారం చర్యలు చెపట్టారన్నారు. పరంపరాగత కృషి వికాస్ యోజన(పికెవైవై)యంఓవిసిడి..ఎన్‌ఇఆర్ వంటి పథకాల ద్వారా రైతులకు ప్రత్యామ్నాయ ఎరువులపై ప్రత్యక్ష నిధుల బదిలీతో ప్రోత్సాహం కల్పిస్తున్నామన్నారు. తాజా నిర్ణయం కారణంగా 2023 జూన్ 28న కేంద్ర ఆర్థిక వ్యవహారాల కమిటీ (సిసిఇఎ) పియం. ప్రణం కార్యక్రమాన్ని ఆమోదించిందని, దీని ద్వారా రసాయిన ఎరువుల వినియోగాన్ని తగ్గించేందుకురాష్టాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రోత్సాహక నిధులు అందించబడుతాయని కేంద్ర మంత్రి తెలిపారు.

పనులు పరిశీలించిన ట్రస్టు చైర్మన్

కోవూరు, ఆగసు6 ప్రభాతవార్త : కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు ద్వారా రూ. 15 లక్షల వ్యయంతో విద్యార్థినులకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ పనులన్ ట్రస్టు చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి బుధవారం పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన చేపట్టే నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయితో ఈ మరుగుదొడ్లు ప్రారంభోత్సవం, తదితర అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. త్వరలోనే వీటిని ప్రారంభించేలా తగు చొరవ తీసుకుంటామన్నారు. రానున్న రోజుల్లో తమ ట్రస్టు ద్వారా ఈ పాఠశాల అభివృద్ధికి మరింత చర్యలు తీసుకునేలా చొరవ తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి డాక్టర్ పచ్చిపాల మల్లికార్జునరెడ్డి, శేఖర్ స్వామి, తదితరులు ఉన్నారు.

రైతులు ఎరువుల యాజమాన్య పద్ధతులు తప్పక పాటించాలి

కోవూరు, ఆగసు6 ప్రభాతవార్త : వ్యవసాయంలో వస్తున్న నూతన సాంకేతిక పద్ధతులను అవగాహన చేసుకోవడమే కాకుండా ఎరువుల యాజమాన్య పద్ధతులపై ప్రతి రైతు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని నెల్లూరు ఏఆర్‌ఎస్ శాస్త్రవేత్త వినీత తెలిపారు. కోవూరు మండలం లేగుంటపాడు, మోడేగుంట గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తతో కలిసి వ్యవసాయాధికారులు పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో మోతాదుకు మించి భాస్వరం ఎరువులు పైపాటుగా వాడడం వలన వాతావరణంలో కాలుష్యం ఏర్పడి చీడపీడల సమస్య ఎక్కువౌతుందన్నారు. దీనికి తోడు భూమిలో సారవంతం పూర్తిగా తగ్గిపోతుందన్నారు. భాస్వరం ఎరువులను దుక్కిలో నాటిన 15 రోజుల లోపు వేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె రైతులకు సూచించారు. యూరియా రెండున్నర బస్తా, పొటాష్ 30 కిలోలు ఎకరానికి ఖచ్చితంగా వాడాలన్నారు. సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు రైతులు తప్పక పాటించాలన్నారు. అదేవిధంగా ఎవరైనా అన్నదాత సుఖీభవకు అర్హత ఉండి సాంకేతిక కారణాల చేత నమోదు కాకపోతే అటువంటి వారు వారి వారి వారి గ్రామాల్లో ఉన్న వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు. ప్రస్తుతం వరిలో అక్కడక్కడ సుడిదోమ , మానిపుండు తెగులు సోకి ఉన్నాయని, సుడి దోమ నివారణకు తిలోమెథాక్సాన్ 40 గ్రాములు , అదేవిధంగా మానిపుండు తెగులుకు టిల్ట్ 200 ఎంఎల్ ఎకరానికి వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి టి. రజని, గ్రామ వ్యవసాయ సహాయకులు కీర్తన, మెహర్నిసా రైతులు ఉన్నారు.

ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పనితీరు మరింత పెంచుకోవాలి

కోవూరు, ఆగసు6 ప్రభాతవార్త : కోవూరు మండలంలో ప్రస్తుతం కాలనీలో గృహ నిర్మాణాలు జరుగుతున్న లబ్దిదారులకు మరింత అవగాహన కల్పించి సకాలంలో నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండలంలోని అన్ని గ్రామాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ వారికి కేటాయించిన ప్రాంతాల్లో ప్రతి రోజూ పర్యటించి నిర్మాణాలు మరింత వేగవంతం కావడమే కాకుండా సకాలంలో పూర్తిచేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ దిలీప్‌కుమార్, మండలంలోని అన్ని సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

టైలరింగ్ ద్వారా స్వయం ఉపాధి పొందే అవకాశం

కోవూరు, ఆగసు6 ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతంలోని మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలోని సచివాలయంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణా శిబిరాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ పూర్తిగా ఉచితమని, గ్రామీణ ప్రాంత మహిళలు క్రమం తప్పకుండా ఈ కుట్టు శిక్షణకు వచ్చి శిక్షణను దిగ్విజయంగా పూర్తి చేసుకున్నారన్నారు. అటువంటి వారికి త్వరలో కుట్టు మిషన్ కూడా అందజేయడం జరుగుతుందన్నారు. 50 రోజుల పాటు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పూర్తిగా ఆకళింపు చేసుకుని తద్వారా ప్రతి మహిళ స్వయం ఉపాధి రంగాల్లో అభివృద్ధి పథంలోకి రావాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోలంరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సలీమ్, కుట్టు శిక్షణ శిక్షకులు ఉన్నారు.

ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా

కోవూరు, ఆగసు6 ప్రభాతవార్త : పుట్టిన వెంటనే గంట లోగా బిడ్డకు ముర్రుపాలు తాగిస్తే అది ఆ బిడ్డకు మొదటి టీకాగా ఉపయోగపడుతుందని ఐసీడీఎస్ ఇన్‌చార్జి సీడీపీవో ఉమా అన్నారు. కోవూరులోని పెళ్లకూరు కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఆరునెలల వరకు తల్లిపాలు మాత్రమే అందించాలన్నారు. వీటిలో ఉండే బలవర్థకమైన పోషకాలు బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిగా పనిచేస్తాయన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాలను గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అనంతరం చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు బాల్య వివాహాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలలోపు బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వివాహ వయస్సు వచ్చిన తర్వాతనే వివాహాలు చేయాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. అనంతరం బాల్య వివాహాలు చేయము అని మహిళలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ మున్వీర్ సుల్తానా, ఏఎన్‌ఎం సుభాషిణి, ఆశా కార్యకర్త రాధ, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎంవీ ధనలక్ష్మి, ఏ. నాగమ్మ, కె. సుమతి, ఎస్. ముత్యాలమ్మ, ఆయాలు , గర్భవతులు, బాలింతలు ఉన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని తప్పనిసరిగా తినాలి

**కోవూరు, ఆగస

సేవా తత్పరుడు పద్మాకర్‌రావు

బుచ్చి ఆగష్టు 6 ప్రభాతవార్త నేషనల్ హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టిన మా మిత్రుడు పద్మా కర్‌రావు సేవా తత్పరు డని జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్య లు, సీనియర్ మైనార్టీనాయకులు షేక్ అలా బక్షు పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాళెంలోని జ రిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు రాష్ట్ర ఇంచార్జిగా పద్మా కర్‌కి బాధ్యతలు అప్పగించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని అ న్నారు. బుచ్చి మండలంలో విద్యాబ్యాసం ముగించుకొని కర్నూలు జిల్లాకి వలస వెళ్లారని అక్కడ నర్సింగ్ కాలేజి ఏర్పాటు చేసి నర్సింగ్‌కి రాష్ట్ర ప్రెసిడెంట్‌గా వ్యహరిస్తున్నారని గుర్తు చేశారు. కష్టాలలో ఉన్న వారికి సహాయం చేసే గుణం పద్మాకర్‌దని ఆయన కొనియాడారు. పద్మాకర్ ఈ పదవికి వన్నె తెస్తాడని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట పలువురున్నారు.

ఆహారంలో చిరు ధాన్యాలు తగిన మోతాదులో ఉండాలి

కోవూరు, ఆగసు6 ప్రభాతవార్త : మానవుని యాంత్రిక జీవితంలో తీసుకునే ఆహారంలో తప్పనిసరిగా చిరు ధాన్యాలు తగిన మోతాదులో ఉంటేనే ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగ రాజకుమారి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం డీఆర్‌డీఏ , కేవీకే సంయుక్త ఆధ్వర్యంలో చిరుధాన్యాల ఆధారిత పోషణ మరియు వంటల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఆమె మాట్లాడుతూ మనం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు తప్పక ఉండాలన్నారు. చిరుధా న్యాల్లో బలవర్ధకమైన పోషకాలు ఉన్నాయని, ఇటువంటి వాటిని వారు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని చిరుధాన్యాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా చిరుధాన్యాల్లో ఫైబర్ ఎక్కువగా ఉం టుందన్నారు. దీని వలన జీర్ణ ప్రక్రియ బాగా ఉంటుందన్నారు. ఈ చిరుధాన్యాల్లో రాగులు, కొర్రలు, వేరు శెనగలు , తదితర వాటిపై ప్రత్యేకమైన దృష్టి సారించి వాటి ద్వారా పలు వంటకాలు చేసి పిల్లలకు అందిస్తే వారిలో రోగ నిరోధక శక్తితో పాటు బలవర్ధకమైన ఆహారం వారికి అందుతుందన్నారు. అదేవిధంగా ఈ చిరుధాన్యాల ద్వారా చేపట్టిన పలు పదార్థాలతో స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా వ్యాపారవేత్తలుగా మా రేందుకు అవకాశం ఉంటుందని, ఇందుకు డీఆర్‌డీఏ తగు ప్రొత్సాహం అందిస్తుందన్నారు. కొర్రలు, అరికె లు, రాగులు, జీడిపప్పు, బాదంపప్పు వంటి వాటిలో బలవర్ధకమైన పౌష్టికాహార పాళ్లు ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని చిరుధాన్యాలతో తయారు చేసిన వంటలపై తగు దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా మునగ సాగు చేసుకుంటే తద్వారా స్వయం ఉపాధి పొందడమే కాకుండా ఆర్థికంగా కుటుంబాన్ని నిలదొక్కుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇటీవల కాలంలో డీఆర్‌డీఏ ద్వారా తీరప్రాంత గ్రామాల్లో ఉండే పొదుపు మహిళలకు సముద్రపు నాచు పెంపకంపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రధానంగా చిరు ధాన్యాల్లో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుందని, ఇది పిల్లల మెదడుకు మంచి ఇంధనంగా పనిచేస్తుందన్నారు. సగటు మనిషికి రోజూ 38 గ్రాముల పీచు పదార్థం అవసరమని చిరుధాన్యాల్లో 28 నుంచి 38 గ్రాముల పీచు పదార్థం లభిస్తుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఏపీవో ప్రసాద్, డీపీఎం లైవ్‌లీ హుడ్ మధుసూదన్‌రావు, స్త్రీనిధి ఏజీఎం కామాక్షయ్య, ఏపీఎంలు నాగేంద్ర ప్రసాద్, దుర్గా శ్రీనివాస్, సుబ్బరాజులు పలు సూచనలు చేశారు.

నిమ్మచెట్లను ధ్వంసం చేయడం బాధాకరం

నెల్లూరు అగ్రికల్చర్, ఆగష్టు 6, ప్రభాతవార్త నెల్లూరులోని సైదాపురం మండలం కమ్మవారిపల్లి గ్రామానికి చెం దిన తురక మస్తానయ్య అచ్చి కృష్ణ య్యలకు సంబంధించిన 650 నిమ్మ చెట్లను అధికారులు ధ్వంసం చేసిన విష యంపై బుధవారం నెల్లూరు ఆర్డీఓ కా ర్యాలయంలో ఆర్డీఓ ఎన్ఎస్ అనూషను కలిసి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం,ఆంధ్రప్రదేశ్ వడ్డెరవృత్తిదారుల సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం తదితర సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.పుల్లయ్య మాట్లాడుతూ సైదాపురం మండలం మొలకలపూడి రెవెన్యూ పరిధిలోని 793 సర్వే నెంబరులో ఉన్న గద్దలతిప్ప పోరంబోకులో 40 ఎకరాలను 23 మంది ఎస్సీ, ఎస్టీ,బీసీలు 40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో వడ్డెర కులస్తులైన తురక మస్తానయ్య, అచ్చి కృష్ణయ్యపై వ్యక్తిగత కక్షలను దృష్టిలో పెట్టుకుని స్థానిక అధికార పార్టీకి చెందిన నాయ కుడు పల్లేటి వెంకటేశ్వర్లు, పోలీసు, రెవెన్యూ అధికారులను వెంటబెట్టుకొని నిమ్మ చెట్లను ధ్వంసం చేయిం చాడని ఆరోపించారు. ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ అనూషకు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పం దించిన ఆర్డీఓ ఎన్ఎస్ అనూష మాట్లాడుతూ ఈ భూమి విషయమై సాగులో ఉన్న రైతులకు ఇది ప్రభుత్వ భూమి అని తెలియజేశామన్నారు. అయినా కూడా రైతులు స్పందించలేదని దీంతో నిమ్మ ప్రభుత్వ చెట్లను తొలగించడం జరిగిందని తెలియజేశారు. ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉంటే చర్యలు తీసుకోకుండా ఎలా ఉంటామని నేతలను ప్రశ్నించారు. ఏదీ ఏమైనా ఈ విషయం కలెక్టర్‌కి తెలియజేస్తే ఈ భూమిపై ఏ నిర్ణ యం తీసుకోవాలో తమను ఆదేశిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు వడ్డెర వృత్తి దారుల సం ఘం కార్యదర్శి గుంజి దయాకర్, అధ్యక్షులు కోటకొండ వెంకటేష్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరు పాలు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పశువుల షెడ్లకు రుణాల మంజూరు

- కిసాన్ క్రెడిట్ కార్డు కలిగిన రైతులు అర్హులు - పశుసంవర్ధకశాఖ ఉపసంచాలకులు సోమయ్య

నెల్లూరు అగ్రికల్చర్, ఆగష్టు 6, ప్రభాతవార్త పాడి రైతులను ప్రోత్స హించేందుకు పశుసంవర్ధకశాఖ, పశువుల షెడ్లను నిర్మిస్తోందని అందు కోసం స్వల్ప రుణాలను అందిస్తున్నట్లు ఆ శాఖ ఉప సంచాలకులు టి. సోమయ్య వెల్లడించారు. నెల్లూరులోని వెంటర్నరీ పోలిక్లినిక్‌లో బుధ వారం ఆయన ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడారు. నాలుగు అంత కన్నా ఎక్కువ పశువులు ఉన్న వారి కోసం ఈ పథకం ప్రవేశపెట్టినట్లు చెప్పారు. పథకానికి కిసాన్ క్రెడిట్ కార్డు కలిగిన రైతులు అర్హులని తెలి పారు. ఈ పథకం ద్వారా పశుసంవర్ధకశాఖ రూ.1,60,000 రూపాయ లను బ్యాంకుల ద్వారా అందిస్తుందని వివరించారు. కిసాన్ క్రెడిట్ కార్డు కలిగిన రైతులు అర్హులని వెల్లడించారు. ఈ రుణాలను రైతులు ఒక సంవత్సరం లోపు తిరిగి చెల్లిస్తే మరలా రుణం పొందవచ్చు అని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కరుణామయి విద్యా సేవలను సద్వినియోగం చేసుకోండి

గోనుపల్లి(రాపూరు), ఆగష్టు6ప్రభాతవార్త గ్రామీణ ప్రాంతలలోని పేద విద్యా ర్థులకు పెంచలకోనలోని శ్రీశ్రీశ్రీ మా తృదేవి విశ్వశాంతి ఆశ్రమ వ్యవస్థా పకురాలు శ్రీశ్రీశ్రీ భగవతి కరుణా మ యి విజయేశ్వరీ దేవి అందిస్తున్న సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కరుణామయి విద్యాసంస్థల ఇన్‌చార్జ్ వెంకట రాముడు కోరారు. బుదవారం గోనుపల్లిలోని శ్రీ కరుణామయి విద్యాలయంలో విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ పులిపాటి విజయ్ భరత్ ఆదేశాలతో యూనిఫామ్, బూట్లు, డైరి, బెల్ట్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జ్ వెంకట రాముడు మాట్లాడుతూ అమ్మ శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి మారుమూల ప్రాంతమైన ఇక్కడ కార్పోరేట్ వస తులతో, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడమే కాకుండా వారికి అవసరమైన విద్యా సామాగ్రిని సైతం ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోని కష్టపడి చదివి మంచి పలితాలను సాధించి వున్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. మస్తానయ్య, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

వెంగారెడ్డిపాళెంలో పొలం పిలుస్తొంది

సంగం ఆగష్టు 6 ప్రభాతవార్త సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో పొలం పిలుస్తొంది కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈకార్యక్రమం గ్రామ సర్పంచ్ ఆనం ప్ర సాద్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. అగ్రిక ల్చర్ ఏఓ శశిదర్ రైతులకు వ్యవసాయంపై అవగాహన కల్పించారు. రైతులకు ఇస్తున్న స్కీం లు గురించి వివరించారు అన్నదాత సుఖీభావ పడనివారు గ్రీవెన్స్‌లో అప్లై చేసు కోమని సూచించారు. ఈకార్యక్రమంలో వీఏఓ సుజాత, పంచాయితీ సెక్రటరీ ఉదయ్, రైతులు పాల్గొన్నారు.

40 సంవత్సరాలుగా మారని మీ తలరాతలు మారుస్తా

- ఉదయగిరి ఎస్టీ కాలనీ వాసులు కనీస వసతులకు నోచుకోలేదు
- 40 కుటుంబాల సమస్యలను తీర్చి, వారికి గూడు, కూడు, మౌళిక వసతులు కల్పిస్తా
- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్



ఉదయగిరి, ఆగష్టు 6, ప్రభా తవార్త ఉదయగిరి పట్టణ పరిధిలోని ఎస్టీ కాలనీ వాసుల 40 సం వత్స రాలుగా మారని తలరాతలను మారుస్తానని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఉద యగిరి పట్టణం పరిధిలోని ఎస్టీ కాల నీలో జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. కాలనీలో ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిం డర్, అన్నదాత సుఖీభవ, పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఎస్టీ కాలనీలో గుడిసెలలో నివాసం ఉండేవారిని చూసి, మీ తలరాతలు మారుస్తానని మీ అందరికి కాలనీలు వచ్చే విధంగా కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. వారి వద్ద సమాచారం తీసుకుని, హౌసింగ్ డీఈకి అందజేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ఏడాది పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, సూపర్ సిక్స్ పథకాలను అద్భు తంగా అమలు చేశారన్నారు. జులై 2వ తేదీ నుండి నేటి వరకు నియోజకవర్గంలోని మా నాయకులు కార్య కర్తలు 143 పంచాయతీలలో ప్రతి గడపకు తిరిగి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక మాలను వివరించి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారన్నారు. వారందరికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఉదయగిరి అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నానని, ఆనకట్ట పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అదే విధంగా ఉదయగిరి దుర్గాన్ని పర్యాటక కేంద్రంగా చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో ఉదయగిరి నియోజకవర్గం రెవెన్యూ డివిజన్ కాబోతుందన్నారు. సబ్ స్టేషన్ల పరిధిలో సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కనిగిరిలో 300 ఎకరాలలో ఎంఎస్ పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఉదయగిరి సంబంధించి మోడల్ కాలనీ సమస్యను కూడా పరిష్కరిస్తానని అన్నారు. రేపు జరిగే ప్రత్యేక గ్రీవెన్స్‌లో ప్రజలు పాల్గొని వారి సమస్యలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సీహెచ్ బయన్న, నల్లిపోగు నరసింహులు, ఇతర నాయకులు, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

అరుణోదయ వార్షికోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే

కావలిరూరల్, ఆగష్టు6ప్రభాతవార్త అరుణోద యా క్లాత్ మార్కెట్ 44వ వార్షికోత్స వ వేడు కల్లో కావలి ఎమ్మె ల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి పా ల్గొన్నారు. బుదవారం మార్కెట్‌కు విచ్చేచిన ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డికి మార్కె ట్ కమిటీ ప్రతిని ధులు ఘనంగా స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా పూజా కార్యక్ర మాలలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రసాదా న్ని స్వీకరించి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని కోరుకున్నారు. కావలి కీర్తి ప్రతిష్టలు పెంచడంలో దివం గత దోడ్ల రామచంద్రా రెడ్డి మరియు అర్యవైశ్యుల పాత్ర ఎనలేనిదని ఎమ్మెల్యే తెలిపారు. జవహర్ భారతిని స్థాపించి ఎంతో మంది విద్యార్థులకు కావలి పట్టణాన్ని నిలయం చేసిన వ్యక్తి దోడ్ల రామచంద్రా రెడ్డి అని, అలాగే 44 ఎళ్ల కింతమే వస్త్ర వ్యాపారానికి కాంప్లెక్స్ స్థాపించి, మినీ ముంబాయిగా పేరు ప్రఖ్యాతలు వైశ్యులు తీసుకోని రావడం జరిగిందన్నారు. అందరి అదరాభిమానాలు చూరగోంటూ వస్త్ర వ్యాపారం దిన,ది నాభివృద్ధి జరగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికోండ కిశోర్ బాబు, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, బిజేపి నాయకులు కందుకూరి సత్యనారాయణ సివిసి సత్యం, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

మగ్గంకి 200, పవర్ల మగ్గానికి 500
యూనిట్లు ఉచితంగా ఇవ్వడం అభినందనీయం

బుచ్చి ఆగష్టు 6 ప్రభాతవార్త కూటమి ప్రభు త్వం మగ్గంకి 2 వందల యూనిట్లు, పవర్ మగ్గా నికి 5 వందల యూనిట్లు ఉచితంగా త్రిప్ట ఫండ్, ఐదు కోట్లు ఇవ్వడం హర్షనీయమని పద్మశాలి కార్పో రేషన్ రాష్ట్ర డైరక్టర్ తాళ్ళ నరసింహస్వామి హర్షం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ఆయన ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుకి,విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌కి, హ్యాండ్లూమ్ మంత్రి సబితమ్మకు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుచ్చిలో మ గ్గాలు పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆశం సురే ష్, చేనేత విభాగం జిల్లా కన్వీనర్ దోని పర్తి వెంకట రమణయ్య, నేతరాజు వెంకటేశ్వర్లు, తుమ్మల చర్ల వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం

నెల్లూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త -వైద్యం 33/11 కేవీ ఆటోనగర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ జ్యోతి నగర్ ఫీడర్ నందు చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా టీచర్స్ కాలనీ, జ్యోతి నగర్, మెయిన్ రోడ్డు, రైల్వే గేట్ రోడ్డు పరిసర ప్రాంతాలలో ఉదయం 8.30గంట నుండి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. 33/11 కేవీ రామ్మూర్తి నగర్ సబ్ స్టేషన్ పరిధిలో 11 కేవీ జేమ్స్ గార్డెన్ ఫీడర్ నందు మరమ్మత్తుల కారణంగా వెంకటరామపురం, జేమ్స్ గార్డెన్ పరిసర ప్రాంతాలలో ఉదయం 7గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. 33/11 కేవీ పడారుపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ సప్తగిరి కాలనీ ఫీడర్ నందు మరమ్మత్తుల కారనంగా సప్తగిరి కాలనీ, భారతి లేఅవుట్, దండోరా కాలనీ, మారుతి లేఅవుట్, పాండురంగ కాలనీ, జర్నలిస్టు కాలనీ, ఓల్డ్ వేదాయపాలెం పరిసర ప్రాంతాలలో ఉదయం 8.30గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. 33/11 కేవీ తెలుగు గంగ సబ్ స్టేషన్‌లోని 11 కేవీ గాంధీ నగర్ ఫీడర్ నందు విద్యుత్ లైన్ మార్చే పనుల కారణంగా వెంగలరావ్ నగర్, చాణక్య పూరిన, ఆర్‌సీ ఆర్ నగర్, గాంధీ నగర్, వివర్స్ కాలనీ, డైకస్ రోడ్డు పరిసర ప్రాంతాలలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ తెలియజేశారు.

అనుమతులను అతిక్రమిస్తే నిర్మాణాలను తొలగిస్తాం
కమిషనర్ వై.ఓ నందన్

జేమ్స్ గార్డెన్ లో మూడు భవనాల కూల్చివేత

నెల్లూరు కార్పొరేషన్,ఆగష్టు 6 ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం నిర్దేశిం చిన అనుమతులను అతిక్రమించి చేపట్టిన నిర్మాణాలను తప్పనిసరిగా కూల్చివేస్తామని కమిషనర్ వై.ఓ నం దన్ హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘించి అదనంగా అంతస్తులను నిర్మించిన స్థానిక వెంకట రామా పురం, జేమ్స్ గార్డెన్ ప్రాంతంలోని మూడు భవనాలను కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది బుధవారం తొలగించారు. అనుమతులను అతిక్రమించి చేపట్టిన అనధికార నిర్మాణాల తొలగింపుకు గతంలోనే నోటీసులు జారీ చేసి డెమోలిషన్ ఆర్డర్స్ ను కూడా యజమానులకు అందజేశామని కమిషనర్ తెలిపారు. భవనాల యజమానులు కొంత గడువు కోరి స్వయంగా అనధికార నిర్మాణాలని తొలగించుకుం టామని ప్రకటించి, నిర్దేశించిన సమయానికి తొలగించకపోవడంతో టౌన్ ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో అదనపు అంతస్తుల నిర్మాణాలు తొలగించే ప్రక్రియను చేపట్టామని తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగం మార్గ దర్శకాలలో భవన నిర్మాణ యజమానుల సౌలభ్యం దృష్ట్యా అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, వాటిని సద్వినియోగం చేసుకొని నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. అనధికార కట్టడాలు, అనుమతులు ఆక్రమించిన నిర్మాణాలను ఎట్టి పరిస్థితులను తొలగించి వేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.

సహారా ఎడ్యుకేషనల్ సేవలు అభినందనీయం
డిప్యూటి తహసిల్దారు భాగ్యలక్ష్మీ

బుచ్చి ఆగష్టు 6 ప్రభాతవార్త పేద విద్యా ర్థులకోసం,,,,, వృద్ధులకోసం,,,,, అనేక సంవత్సరాల నుండి సహాయసహకారాలు అందిస్తున్న సహారా ఎడ్యుకే షనల్ సేవలు అ బినందనీయమని డిప్యూటి తహసిల్దారు బా గ్యలక్ష్మీ ప్రశంసిం చారు. బుచ్చిరెడ్డిపాళెం లోని ఎస్‌సి బాలికల హాస్టల్ -1,ఎస్‌సి బాలి కల హాస్టల్ -2లో దుప్పట్లు పంపిణి కార్య క్రమంలో ఆమె మాట్లాడుతు సహారా ఎడ్యు కేష నల్ డవలప్‌మెంట్ వ్యవస్థాపకులు య జ్ఞానిభాషా సేవాతత్పరుడని ఆమె అబి. నం దించారు. దాతల సహకారంతో ఆయన చేస్తున్న సేవలు ఆదర్శవంతమైనవని అ న్నారు. అనంతరం యజ్ఞానిభాషా మాట్లాడులు ప్రస్తుతం బాలికలు అన్ని రం గాలలో దూసుకొని వెళు తు న్నారని, ప్రభుత్వం కూడా వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అంది స్తుందని తెలిపారు. ప్రతి బా లిక బాగ చదువుకోవాలని ఉన్నతస్థాయికి ఎదగాలని ఆయన కాంక్షిం చారు. ఈకార్యక్రమంలో వార్డన్లు సంధ్య, షకినా ,హాస్టల్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేచే రూ.65 లక్షలతో అన్న క్యాంటీన్‌కు శంకుస్థాపన

- పేదలకు రూ.5కే టిఫిన్, భోజనం అందిస్తున్న ఘనత సిఎం చంద్రబాబుదే

ముత్తుకూరు, ఆగస్టు 6, ప్ర భాతవార్త ముత్తుకూరులో అ న్న క్యాంటీన్ భవన నిర్మాణ పనులను పరిశీలించి సర్వే పల్లి శాసనసభ్యులు సోమి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి బు ధవారం పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి మాట్లాడుతూ ముత్తుకూరులో అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రూ.65 లక్షలతో భవన నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. అన్న క్యాంటీన్ కార్యకలాపాలు ప్రారంభం కాగానే రూ.5కే టిఫిన్, భోజనం అందించనున్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సర్వేపల్లి నియోజకవర్గంలో ముత్తుకూరు, పొదల కూరులో అన్న క్యాంటీన్లు నిర్వహించామన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే వాటిని ఎత్తేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మొదటి విడతలో ముత్తుకూరులో క్యాంటీన్ ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. ముత్తుకూరు ప్రాంతంలో పెద్దసంఖ్యలో పరిశ్రమలున్న నేపథ్యంలో వేలాది మంది కార్మికులు ఉంటుందన్నారు. స్థానికులతో పాటు కూలీలు, కార్మికుల ఆకలిని ఈ అన్న క్యాంటీన్ తీర్చ నుందన్నారు. తమిళనాడులో ఒక సంప్రదాయం ఉందన్నారు. డీఎంకే చేపట్టిన పథకాలను అన్నా డీఎంకే కొనసాగించారు. అన్నా డీఎంకే ప్రారంభించిన స్కీములను డీఎంకే ముందుకు తీసుకెళ్లదన్నారు. కానీ పేదల ఆకలిని తీరుస్తున్న అమ్మ క్యాంటీన్ల విషయంలో మాత్రం ఈ సంప్రదాయానికి స్వస్తి పలికి డీఎంకే ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. ఏపీలో మాత్రం మీ బిడ్డ, మీ బిడ్డ అని చెప్పుకునే జగనన్న అధికారంలోకి రాగానే పేదల పొట్టపై కొట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వ్యాప్తం అన్న క్యాంటీన్లు పున:ప్రారం భమ య్యాయి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, సీనియర్ నాయకులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, ఈదురు రామ్ ప్రదీప్ కుమార్ రెడ్డి, ము త్తుకూరు పట్టణ అధ్యక్షుడు బొల్లిగర్ల శ్రీనివాసులు ఉపసర్పంచ్ సుంకర శ్రీనివాసులు, అక్కయ్య గారు ఏడు కొండలు, కృష్ణపట్నం సీనియర్ నాయకులు రాగల శివకృష్ణ, కృష్ణపట్నం దేవస్థానలు చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, తిరుమల శెట్టి సతీష్ నాయుడు, మోడం రామచంద్ర రెడ్డి మైనార్టీ నాయకులు షఫీ ఉల్లా, ఆలిముత్తు, శ్రీధర్ రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులంతా ట్రేడ్ లైసెన్సు తీసుకునేలా చర్యలు తీసుకోండి

ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కనకాద్రి



నెల్లూరు కార్పొరేషన్,ఆగష్టు 6 ప్రభా తవార్త: నెల్లూరు నగర పాలక సంస్థ పరి ధిలోని అన్ని వ్యాపారాలకు ట్రేడ్ లైసె న్సులు తప్పనిసరి అని, సచివాలయాల వారిగా సంబంధిత శానిటేషన్ కార్యదర్శులు నూతన వ్యాపారాలను గుర్తించి వ్యాపా రస్తులం తా ట్రేడ్ లైసెన్సులు తీసుకు నేలా, క్రమం తప్పకుండా లైసెన్సులను రె న్యువల్ చేసుకునే విధంగా చర్యలు తీసు కోవాలని నగర పా లక సంస్థ ఆరోగ్య శాఖా ధికారి డాక్టర్ కనకాద్రి ఆదేశించారు. పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శాని టేషన్ కార్యదర్శులతో వా రాంతపు సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కౌన్సిల్ సమా వేశ మందిరం లో బుధవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ఇం టింటి చెత్త సేకరణ ప్రక్రియను క్రమం తప్పకుండా చేపడుతూ, 24 గంటల లో పునే గార్బేజిల నుంచి సేకరించిన చెత్తను డంపింగ్ యా ర్డులకు తరలించేసేలా సి బ్బందిని పర్యవేక్షించాలని శానిటేషన్ వి భాగం అధికారులు, వార్డు సచివాలయ కా ర్యదర్శులను ఆదేశిం చారు. 24 గంటల